## కొత్తూరు సుబ్బారాయునికి 10 గ్రాములు (ఒక తులం)

# బంగారు నాగపడిగె విరాళం..!

**-ఆలయ ఈవో యం.రామకృష్ణ.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం. సెప్టెంబర్ 28:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 10 గ్రాములు (ఒక తులం) బంగారు నాగ పడిగెను ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. నంద్యాల మండలం, కానాల గ్రామానికి చెందిన భాష్యం సుబ్బనరసయ్య గౌడ్, మల్లమ్మ వార్ల కుమారుడు, కోడలు బి. నాగ మనోహర్, సరిత కుటుంబ సభ్యులు వారికి శ్రీ స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 10 గ్రాములు (ఒక తులం) ఒక లక్ష 11 వేలు విలువగల బంగారు నాగ పడిగెను అధికార సిబ్బందికి అందజేశారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదము అందజేశారు.


## కొత్తూరు సుబ్బారాయుని లో ఆదివారం ప్రత్యేక పూజలు..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. సెప్టెంబర్ 28:** పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, అష్టోత్తర శత క్షీరాభిషేక రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దసరా నవరాత్రులు మరియు పాఠశాలలు సెలవులు నేపథ్యంలో భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.







## అభిరుచి మధు ఆధ్వర్యంలో వైభవంగా

# గుర్రం జాషువా జయంతి వేడుకలు.

### బనగానపల్లెలో 250 మంది కార్యకర్తలతో ర్యాలీ.

### ప్రధాని మోడీ పుట్టిన రోజు పక్షోత్సవాల్లో భాగంగా ఘన కార్యక్రమం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28:**
ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా, నంద్యాల జిల్లా బనగానపల్లెలో గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు నేతృత్వంలో 250 మంది పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులతో కలిసి పెద్ద ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ గ్రామం వాస్తవ సాంస్కృతిక పర్యావరణంలో హర్షధ్వనులతో, జాషువా కవిత్వాన్ని, దాని సామాజిక సందేశాలను గుర్తుచేసే స్లోగన్లతో సాగింది.కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అభిరుచి మదు గుర్రం జాషువా జీవిత విశేషాలను, ఆయన కవిత్వంలో వ్యక్తమైన సామాజిక, సాంస్కృతిక సందేశాలను వివరించారు. జాషువా కవితలు ప్రజల జీవితం, సాధారణ అనుభవాలను ప్రతిబింబిస్తూ సమాజానికి స్ఫూర్తినిచ్చే శక్తివంతమైన కవిత్వం అని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కవులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని సత్కరించారు, వారి రచనలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించబడింది.

కార్యక్రమంలో శివ కృష్ణ యాదవ్, మేడ మురళి, హరికృష్ణ, యాదగిరి, కాశెట్టి చంద్ర, ఉపేంద్ర రెడ్డి, రవికుమార్, నిమ్మకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ వేడుకలో అభిరుచి మదు నాయకత్వం ప్రత్యేకంగా హైలైట్ అయ్యింది. ఆయన జాషువా జయంతిని ఘనంగా నిర్వహించడం, కవిత్వాన్ని ప్రోత్సహించడం, సమాజానికి కావలసిన సాంస్కృతిక, సాహిత్య విలువలను ప్రోత్సహించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు.

గుర్రం జాషువా కవిత్వం, ఆత్మీయత, సామాజిక అవగాహనలను బనగానపల్లె ప్రజల్లో మరింత ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశ్యంగా నిలిచింది.







